# వీర బాహు

పురాణ గాథల్లోని కులరాహిత్యం తెలిపే అంశాలను గానం చేస్తూ సాగే వేషం వీరబాహు వేషం.

బొర్రమీసాలు, పంచెకట్టు, తలపాగా, కాలికి కంటె, మెడలో తాయిత్తు, భుజాన గొంగళి, నడుముకు బిగించికట్టిన గుడ్డ, చేతిలో డప్పు ఇదీ వీరబాహువేషం.

వశిష్ఠుడు ఊర్వశికీ పుట్టెనని, వాల్మీకి బోయవాడని మహనీయుల జన్మవృత్తాంతాలు తెలుపుతూ నీతిబోధ, ధర్మబోధలతో సాగే పాటలు పాడుతూ లయబద్ధంగా డప్పు వాయిస్తూ చిందులు వేస్తారు.

ప్రతి కళారూపంవల్ల సంఘానికి ఒక ఉపయోగమున్నట్లే ఈ కళారూపం యిచ్చే సందేశం సమాజాన్ని కులవ్యవస్థతో వేరుచేయవద్దని, మనుషులలో ఉన్నవి రెండే కులాలని అవి (1) ఉన్నవారు (2) లేనివారు అందుకనే వీరు

కలిగినవాడిదే గొప్ప కులమురా

లేనివాడిదే లేని కులమురా

అని డప్పువాయిస్తూ చిందులు వేస్తూ తమ కళారూపాన్ని ప్రదర్శిస్తారు.